## అమ్మాయి అందానికి దాసుడైన అతనికి జరిగిన మోసం?

# గరిమెళ్ళ విశ్వనాథం కథ

# తస్మాత్ జాగ్రత్తా!!

ఉదయం అయిదున్నర గంటలవుతూన్నది.

ప్రాతః కాలపు వెలుగురేఖలు దూసుకువస్తూ చీకటి ముసుగుల్ని క్రమేపి తొలగిస్తూన్నాయి.

మార్నింగ్ వాక్ చేస్తున్న భానుమూర్తి టాంక్‌బండ్ మీద అడుగుపెట్టాడు. టాంక్‌బండ్ చివర వరకూ వెళ్ళి వెనక్కి రూముకు చేరుకోవటంతో భానుమూర్తి మార్నింగ్ వాక్ ముగుస్తుంది.

ఆ సంవత్సరమే ఎమ్.ఎస్సీ పాసయ్యాడు భానుమూర్తి. హైదరాబాద్‌లో అసిస్టెంట్ లెక్చరర్‌గా ఉద్యోగం దొరికింది. కాలేజీకి దగ్గరగా బషీర్‌బాగ్‌లో ఓ చిన్న అవుట్‌హౌస్ అద్దెకు తీసుకుని వుంటున్నాడు.

హైదరాబాద్ మహానగరంలో నీటికొరతకి, కలుషితమైన గాలికి మహాకంటకంగా వుంది భానుమూర్తికి. పరిశుద్ధమైన గాలికోసం మార్నింగ్ వాక్ మొదలుపెట్టాడు. నీటి సప్లయి ఏడు గంటల వరకే వుంటుంది కాబట్టి చీకటితోనే నడక తప్ప గత్యంతరం లేకపోయింది.

ఇంకా మసక చీకటిగానే వుంది. కనుచూపు ఎక్కువ దూరం ఆనటంలేదు.

కొద్ది దూరంలో మసగ్గా కన్పిస్తున్న రెండు ఆకారాలు క్రమేపి దగ్గరపడ్డాయి. చూపులకు ఈ మధ్యే పెళ్ళయిన నూతన దంపతుల్లా వున్నారు. ఇద్దరూ ఒకరిమీద ఇంకొరి తల ఆన్చి, చేతులతో ఒకరి నడుము



ఇంకొరు పొదివి పట్టుకుని విలాసంగా నడుస్తున్నారు. మార్నింగ్ వాక్ వలన వచ్చే ఆహ్లాదంకన్నా ఏకాంతం వలన ఉద్భవిస్తున్న ఆనందం ఇద్దరి కళ్ళలో తొణకిసలాడుతున్నది.

తన పెళ్ళయిన తరువాత అలాగే భార్యతో ప్రొద్దున్నే మార్నింగ్ వాక్‌కి వచ్చి మధురానుభూతుల్లో జీవితాన్ని

మర్దించుకోవాలని నిర్ణయించుకున్నాడు భానుమూర్తి.

క్రమేపి మరుగయింది జంట.

సుమారు మూడు వందల గజాల దూరంలో ఓ అమ్మాయి చీరకొంగు పట్టుకుని ఎవరో బలవంతాన లాగుతున్నారు.

సహాయం కోసం హృదయ విదారకంగా అరచింది ఆ అమ్మాయి.

మెల్లని గాలి తెమ్మెరలకి శరీరం చల్లదనంతో ఆహ్లాదకరంగా వున్నా, నరాల్లో పారుతున్న యువరక్తం ఉడుకెక్కింది.

ఆలస్యం చేయకుండా అటు పరుగెత్తాడు భానుమూర్తి.

భానుమూర్తిని చూసిన ఆ అగంతకుడు దగ్గరలో ఉన్న సైకిలు మీదకు ఒక్క ఉరుకుతో దూకి క్షణంలో మరుగయాడు.

దగ్గరకు చేరుకున్న భానుమూర్తి నిశితంగా చూశాడు అమ్మాయి వయిపు. సుమారు ఇరవయి సంవత్సరాల వయసుంటుంది. మంచి శరీర వర్ణంతో, ఆకర్షణీయంగా వుంది. చెదిరిన ముంగురులు గాలికి ఉల్లాసంగా అటూ ఇటూ కదుల్తూన్నాయి.

ఇంకా ఏదో షాక్‌లో వున్నట్టుంది భీతహరిణేక్షణ.

జారిపోయిన పయిటను ఇంకా సరిచేసుకోలేదు.

గుండ్రని వక్షావర్తాలాలు ఇంకా ఎగసిపడుతున్నాయి.

"ఇంక భయపడకండి. వాడు పారిపోయాడు" ధైర్యం చెప్పాడు భానుమూర్తి.

భానుమూర్తి మాటలతో ఈ లోకంలోకి వచ్చింది ఆ కోమలాంగి.

జారిపోయిన పయిటను ఒక్కసారి పైకి తీసి వీపు చుట్టూతా వేసి కప్పుకుంది. జంట నగరాల్లో అంత నిండుగా పైటతో ఒళ్ళు దాచుకున్న వనితలు చాలా అరుదు. ఇది గమనించిన భానుమూర్తి పూర్తిగా ఇంప్రెస్ అయిపోయాడు.

"చాలా థాంక్స్. మీరు పరుగెత్తి రాబట్టి ఆ మనిషి పారిపోయాడు. నన్ను అభాసుపాలు కాకుండా కాపాడారు"

గాద్గదికం పోయింది గొంతు. కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నట్టున్నాయి.

"దానికేముంది లెండి. అది నా ధర్మంగా భావించాను" మాట వరుసకు అన్న మాటలు కావు. భానుమూర్తి హృదయంలో మంచి పైకి తన్నుకువచ్చిన భావం.

ఒక్కతే ఇంత చీకట్లో ఎందుకు వచ్చినట్టో అర్థంకాలేదు భానుమూర్తికి.

"ఇంత చీకట్లో మీరు ఒక్కరే ఎందుకు వచ్చారు"

"మా తమ్ముడితో కలిసి వచ్చాను. నన్ను నడుస్తూ వుండమని చెప్పి అయిదు నిముషాల్లో వస్తానంటూ వెనక్కి వెళ్ళిపోయాడు. వాడు వెళ్లి పదినిముషాలు అవుతున్నది. ఇంతలో ఇది జరిగింది. మీ మేలు ఆజన్మాంతం గుర్తుంచుకుంటాను"

"మీ పేరు తెలుసుకోవచ్చా" అడిగాడు భానుమూర్తి.

"అనిందిత" కంటి చివరితో చూస్తూ జవాబిచ్చింది.

రెండు నిముషాల్లో అనిందిత తమ్ముడు రొప్పుతూ చేరుకున్నాడు.

అనిందిత జరిగిన విషయం వివరించింది. రెండు కన్నీటి బిందువులు చెక్కిళ్ళ మీదుగా మెల్లగా కిందకి జారాయి.

అనిందిత తన తమ్ముడు అనంత్‌ని పరిచయం చేసింది భానుమూర్తికి. అనంత్‌కి కూడా సుమారు అనిందిత వయసే వుంటుంది.

"పదండి వెనక్కి పోదాం" అంటూ భానుమూర్తి వెనక్కి తిరిగాడు.

అనిందిత గురించి ఎక్కువగా తెలుసుకోవాలని ఆరాటం ఉద్భవించింది మనసులో. ఎందుకో ఆ ప్రయత్నం నుంచి విరమించుకున్నాడు భానుమూర్తి.

"మీరు ఎక్కడ వుంటున్నారు?" అడిగాడు భానుమూర్తి.

"ఆనంద్‌నగర్. మీరు?" అనంత్ అడిగాడు.

భానుమూర్తి తన రూమ్ ఎడ్రస్ పూర్తిగా చెప్పాడు.


భానుమూర్తి, అనంత్ పక్కపక్కగా నడుస్తున్నారు.

వెనకాల నాలుగడుగుల దూరంలో నడుస్తున్నది అనిందిత.

భానుమూర్తి రెండుసార్లు వెనక్కి తిరిగి చూసాడు.

"అనిందితకి మగాళ్ళ పక్కన నడవటం సిగ్గు. ఏమనుకోకండి" చెప్పాడు అనంత్.

"అబ్బే. అదే మన సంప్రదాయం కూడా" అన్నాడు భానుమూర్తి చిరునవ్వుతో.



టాంక్‌బండ్ చివర చేరుకున్నారు. భానుమూర్తి ఇద్దరి నుండి సెలవు తీసుకుంటూ అబిడ్స్ వయిపు తిరిగాడు. అనిందిత, అనంత్ సెక్రటరియేట్ వయిపు నడక సాగించారు.

అనిందిత లేత పెదవులు చిన్నగా మెదలటం, అభిమానంతో కళ్ళలో కదలిన మెరుపు గమనించాడు భానుమూర్తి. అవి భానుమూర్తి హృదయంపై గాఢంగా ముద్రవేసాయి.

భానుమూర్తి కనుమరుగవగానే అనంత్, అనిందితలు ఒకరినొకరు చెట్టాపట్టాలేసుకున్నారు.

సాయంత్రం భానుమూర్తి తన రూముకి అయిందు గంటలకి చేరుకున్నాడు. బాగా ఆస్తిపాస్తులున్న కుటుంబం నుంచి వచ్చాడు కాబట్టి రూములో అన్ని హంగులు అమర్చుకున్నాడు. కాఫీ పెట్టుకుని తాగి విశ్రాంతిగా ఇంగ్లీషు నవల చదువుతున్నాడు.

''రావచ్చా''

పిలుపు వింటూ ద్వారం వయిపు చూశాడు భానుమూర్తి.

గుమ్మం దగ్గర అనంత్ నిలబడి వున్నాడు. చేతిలో చిన్న స్టీలు డబ్బా వుంది.

''రండి అనంత్. కూర్చోండి'' కుర్చీ చూపించాడు భానుమూర్తి.

అనంత్ కూర్చున్నాడు భానుమూర్తి ఎదురుగా.

''మీ అక్కయ్య షాక్ నుంచి తేరుకున్నట్టేనా'' నవ్వుతూ ప్రశ్నించాడు భానుమూర్తి.

''ఆ. ఆ షాక్‌కన్నా మీ మేలు ఎన్నటికి మరువలేనిదని రోజంతా చెప్తునే వున్నది. మీ కోసం స్పెషల్ స్వీట్ తయారుచేసింది'' అంటూ చేతిలో వున్న స్టీలు డబ్బా టేబిల్‌మీద పెట్టాడు అనంత్.

భానుమూర్తి పూర్తిగా కరగిపోయాడు.

''ఆ. దానికేముంది లెండి. నా గురించి ఆవిడ అంత కష్టం తీసుకుని స్వీట్ స్పెషల్‌గా చెయ్యడానికి తగ్గ పనేమి నేను చెయ్యలేదు''

''పోనీలెండి. ఇప్పుడు కాకపోతే ఇంకొకప్పుడు చేద్దురుగాని సరేనా''

''అంత ప్రొద్దున్నే మీరు ఎందుకు వాక్‌కి వస్తున్నట్టు?'' ప్రశ్నించాడు భానుమూర్తి. రోజా అనిందితని చూడాలని వుంది భానుమూర్తికి.

''అనిందితకి పొద్దున్నపూట నడక అవసరం అని డాక్టరు చెప్పారు. అనిందిత నాతో తప్ప ఎవరితో బయటకిరాదు. మా అమ్మా నాన్నలది బాగా ముదిరిన వయసు''

''ఏం ఒక్కతే బయటకు వెళ్ళదా'' భానుమూర్తికి ఈ సమాచారం ముందు ముందు ఉపయోగపడవచ్చుననిపించింది.

''ఊహూ! ఒక్కతే వస్తే ఎవరయినా అల్లరి పట్టిస్తారని, ఇంకో మగాడి పక్కన వస్తే అపవాదుల పాలయి అనవసరంగా నిందకి ఆస్కారం వుంటుందని అంటుంది. అందుకే ఒక్క స్నేహితురాళ్ళతోనే బయటకి వస్తుంది''

"అందుకేనేమో మీ వాళ్ళు ముందుచూపుతో అనిందిత అని పేరు పెట్టారు" నవ్వుతూ అన్నాడు భానుమూర్తి.

"వస్తాను. అర్జంటుగా వెళ్ళాలి" వాచీ చూసుకుంటూ కుర్చీలో నుంచి లేచాడు అనంత్.

"ఏమిటో అంత అర్జంటు పని" అడిగాడు భానుమూర్తి.

"ఏమీ లేదు. అనిందిత మూడువందల రూపాయలు అర్జంటుగా కావాలన్నది. అందుకే ఓ ఫ్రెండ్ దగ్గరకు వెళ్తున్నాను. అప్పు తీసుకుందామని"

"అయితే నన్ను ఫ్రెండ్ కింద మీరు జమ కట్టటంలేదన్నమాట" భానుమూర్తి చిరునవ్వుతో ప్రశ్నించాడు అనంత్‌ని.

అనంత్ మొహమాటం పడ్డాడు.

"అది కాదు. మీతో పరిచయం అయి ఒక్కరోజు కూడా కాలేదు"

"దానికేం లెండి పొద్దున్నటి మన పరిచయం సాయంత్రానికి స్నేహంగా మారింది. బహుశా రేపటికి ప్రాణస్నేహంగా మారుతుందేమో" అంటూ పర్సులో నుంచి మూడువందల నోట్లు తీసి అనంత్‌కి ఇచ్చాడు భానుమూర్తి.

కాస్త వణుకున్న చేతుల్తో అందుకున్నాడు అనంత్.

"అప్పు తీర్చడానికి మీరేం బెంగ పెట్టుకోనవసరం లేదు. తీరుబాటుగా ఇయ్యండి. అయినా రోజూ మనం కలుస్తూనే వుంటాం కదా"

"అవుననుకోండి. చాలా థ్యాంక్స్" అనంత్ కళ్ళలో చిన్న మెరుపు తళుక్కుమంది.

"ఒక్క నిముషం వుండండి. మీ స్వీట్లు డబ్బా తీసుకువెళ్దురుగాని" చెప్పాడు భానుమూర్తి.

"అబ్బే. ఇప్పుడు ఏం తొందర వచ్చింది. మీ దగ్గరే వుండనీయండి"

"సరే అయితే రేపు మార్నింగ్ వాక్‌కి వచ్చినప్పుడు తెస్తాను" భానుమూర్తి మాటల్లో ఏదో తీయని భావం తొణికిసలాడుతున్నది.

"రేపు పొద్దున్న వాకింగ్‌కి రావడానికి

## వాగ్దానం పన్ను



"ప్రజలకు నష్టం కలగకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా... ఎలాటి పన్నులు విధించాలో సలహా ఇవ్వండి" అంటూ అడిగారు ముఖ్యమంత్రి విలేఖరుల్ని.

"రాజకీయ నాయకులు చేసే ప్రతి వాగ్దానం మీద పన్ను వెయ్యండి మీకు ఆదాయమే... ఆదాయం!" వెంటనే అన్నాడో విలేకరి.

జోకర్ (హైదరాబాద్)

మాకు వీలు పడదు. రేపు సాయంత్రం మీ రూమ్‌కి వస్తాను. నాతో అనిందిత కూడా వస్తుంది. ఈ స్టీలు డబ్బా రేపు తీసుకువెడతాను'' అని చెప్పి అనంత్ వెళ్ళిపోయాడు.

భానుమూర్తి దృష్టి స్టీలు డబ్బామీద పడింది.

స్వీటు తింటున్నంతసేపు అనిందిత తన సుకుమార హస్తంతో తినిపిస్తున్నంత మధుర భావనతో హృదయం నిండిపోయింది. ఆ రాత్రి నిద్ర కరువయింది భానుమూర్తికి.

మర్నాడు సాయంత్రం ఆరుగంటలకి అనంత్, అనిందిత భానుమూర్తి రూమ్‌కి వచ్చారు. భానుమూర్తికి ఎంతో ఆనందంగా వుంది. ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా మాటలు సాగించాడు. ఎక్కువగా భానుమూర్తే సంభాషణ సాగిస్తున్నాడు. మధ్యమధ్యన అనంత్ మాట్లాడినా, అనిందిత ఎక్కువగా కళ్ళతోనే మాట్లాడింది.

''మూర్తిగారు! నాకు అర్జంటుగా పని వుంది. ఇంటికి వెళ్ళి ఒక్క అరగంటలో వస్తాను. అంతదాకా అనిందిత మీతో మాట్లాడుతూ వుంటుంది'' అని చెప్పి అనంత్ వెళ్ళిపోయాడు.

అప్పటిదాకా అవిరామంగా మాట్లాడుతున్న భానుమూర్తి ఎందుకో మాటల కొరతకి గురి అయ్యాడు. అనిందిత అటూ ఇటూ తిరుగుతూ టేబిలు మీద పుస్తకాలను సవరిస్తున్నది.

''మీకు నా రూము నచ్చిందా'' అడిగాడు భానుమూర్తి.

''చాలా నచ్చింది. కాని దీన్ని రూము అంటారేంటి. ఒక గది, చిన్న కిచెన్, బాత్‌రూమ్ వున్న పర్ణశాల వంటి అందమయిన చిన్న ఇల్లు'' నవ్వుతూ చెప్పింది అనిందిత. ఆ స్వరంలో స్నేహం, ఆప్యాయత, మృదుత్వం మిళితమయి వున్నాయి.

''అవుననుకోండి. కాని బాచిలర్‌గా వుంటున్నాను. కాబట్టి రూమ్ అని చెప్పడమే సమంజసంగా వుంటుంది''

మరికొన్ని నిముషాలు నిశ్శబ్దంతో కాల కడలిలో కలసిపోయాయి.

''మీరు ఏదయినా మ్యాగ్జిన్ చూస్తూండండి. నేను కాఫీ చేసి పట్టుకు వస్తాను'' అని చెప్తూ భానుమూర్తి కిచెన్‌లోకి నడిచాడు.

కాఫీ చేస్తున్నంతసేపూ భానుమూర్తి ఏవో ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

అనిందిత ఒక్కతే వుంది. తన మీద ఎంతో నమ్మకంతో అనిందితని దగ్గరగా తీసుకోవాలనుంది. ఏవో తీయని తలపులు మదిలో కదిలాయి.

కాలేజి రోజులు గుర్తుకు వచ్చాయి భానుమూర్తికి. అమ్మాయిని కౌగిలిలోనికి తీసుకుని ముద్దు పెట్టుకుంటే టిఫిన్ చెయ్యటం అని, అది అయితే భోజనం అని ఎవరికి అర్థం కాకుండా కోడ్‌లో

చెప్పకునేవారు.

బహుశా ఇవాళ టిఫిన్ భాగ్యానికి చేరువ వుతున్నాడేమో!

భానుమూర్తి తనలో తాను చిన్నగా నవ్వుకుంటున్నాడు.

"ఏమిటి విశేషం. మీలో మీరే నవ్వేసుకుంటున్నారు" ద్వారం దగ్గర నిలబడి అడిగింది అనిందిత చిరునవ్వుతో.

"ఏదో లెండి. మీకు చెప్పలేనిది"

"అయితే రాసి చూపించండి. లేదా చేసి చూపించండి" అంటూ కిచెన్‌లోనికి నవ్వుతూ వచ్చింది అనిందిత. పెదాల మీద చిరునవ్వు మసక వెన్నెల్లా పారాడింది.

పక్కకి తిరిగి చూసాడు భానుమూర్తి.

అనిందిత కళ్లలో కోరికలు పరవళ్ళు తొక్కడం గమనించాడు. ఒక్క అడుగు వేసి అనిందిత చుట్టూ చేతులు వేసాడు భానుమూర్తి ధైర్యం చేసి.

భానుమూర్తి మెడ చుట్టూ చేతులు వేస్తూ మునివేళ్ళ మీద అరంగుళాలు పైకి లేచింది అనిందిత.

ఇద్దరి పెదవుల కలయికలో రెండు క్షణాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి. మెడమీద వూపిరి వెచ్చగా తగుల్తూ ఇద్దరిని మరపించింది ఆ సమయం. ఇరువురి మనసులు సుందర సురభి డోలికల్లో ఊగిపోయాయి.

ఒక్కసారిగా విడిపోయి సిగ్గుపడిపోయారు ఇద్దరూ.

చెరో కాఫీ కప్పు తీసుకుని వచ్చి రూములో కూర్చున్నారు. ఇద్దరి మధ్య మూగభాషలో మాటలు కరువయాయి.

భానుమూర్తి వాచీ చూసుకున్నాడు. పూర్తిగా చీకటి పడింది. ఏడుంబావు అయింది.

వాచీ చూస్తూనే అనిందిత కళ్ళలో చిన్నగా భయం కన్పిస్తున్నది.

"అనంత్ ఇంకా రాలేదు. నాకేదో

## పెరుగుతున్న పెద్దవారు



సార్! ప్రపంచంలో పెద్దవారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతోందట! ప్రస్తుతం ఇండియాతో సహా 23 దేశాలలో 65 సంవత్సరాలు నిండినవారి సంఖ్య 20 మిలియన్‌లకు పైగా వుందట. 65 సంవత్సరాలు దాటే వారి సంఖ్య ఏటా రెండున్నర శాతం పెరుగుతోంది. 80 సంవత్సరాలు దాటిన వారి సంఖ్య ప్రపంచ జనాభాలో 14 శాతం వుంది. స్వీడన్‌లో 65 సంవత్సరాలు దాటినవారు అక్కడి జనాభాలో 17 శాతం మంది ఉన్నారు. అంతేకాదు! ప్రపంచంలో ఎక్కువమంది ముసలివారున్న దేశం స్వీడనేనట! అయితే సగటు జీవితకాలం విషయానికి వస్తే జపాన్ 77 సంవత్సరాలతో అభివృద్ధి చెందిన దేశాలలో అగ్రగామిగా వుంది. మంచిదేలెండి! పెద్ద వారుంటే మనకెంతో అండకదా!

—జూపిటర్

భయంగా వుంది. ఎవరయినా వచ్చి మీతో నన్నొక్కర్తిని చూస్తే..." భయంతో గొంతు గాద్గదికం పోయింది అనిందితకు.

"అయితే నేను మీ ఇంటికి వెళ్ళి చూసి వస్తాను. ఈలోగా అనంత్ వస్తే నా కోసం వెయిట్ చెయ్యండి"

అనిందిత ఇంటి ఎడ్రస్ ఇచ్చింది.

ఆనంద్‌నగర్ ఎంతో దూరం లేదు. పది నిముషాల దూరం స్కూటర్‌మీద.

అనిందిత ఇంటి ఎడ్రస్ కోసం అరగంట వెతికాడు భానుమూర్తి. ఆ కాలనీలో ఆ ఇంటి నెంబరు వున్నట్టు లేదు. ఎవరినడిగినా తెలియదనే సమాధానం వస్తూన్నది.

విసిగిపోయి భానుమూర్తి వెనక్కి బయలుదేరాడు.

ఇల్లు కనుగొనలేదని చెప్పడానికి నిరుత్సాహంగా వున్నా, అనందిత తీయని చేరువలో మరి కొంత సమయం గడపవచ్చని ఉత్సాహం కలిగింది భానుమూర్తిలో.

రూముకి చేరుకున్నాడు భానుమూర్తి.

'అనిందిత రూములో. ఒక్కర్తే వుండిపోయింది' అనుకుంటూ తలుపుమీద చేయి వేసాడు భానుమూర్తి.

లోన గడియవేసి వుంటుందనుకున్న భానుమూర్తికి తలుపులు వెంటనే తెరచుకోవటం ఆశ్చర్యాన్ని కల్గించింది.

చుట్టూ చూసాడు భానుమూర్తి.

అనిందిత కన్పించలేదు.

కిచెన్, బాత్‌రూమ్ తలుపులు తీసే వున్నాయి. బీరువా తలుపులు తీసి వున్నాయి. సూట్‌కేస్ లేదు. టేబులు మీద పోర్టబుల్ టివి, టేప్ రికార్డర్, రేడియో, వాచీ మాయమైపోయాయి.

అయోమయ పరిస్థితిలో నిర్వికారంగా అదృష్టహీనుడిలా, ఆశోపహతుడిలా నిలబడిపోయిన భానుమూర్తికి టేబులు మీద చిన్న కాగితం గాలికి మెల్లగా కదుల్తూ కన్పించింది.

'మై డియర్ మూర్తి!

ఒక్క చిన్న ముద్దుకి పరిహారం ఎక్కువగా చెల్లించానను కుంటున్నావు కదూ. ఐ పిటీయూ. కానీ హైదరాబాద్ మహానగరంలో ఇంతకన్నా ఎక్కువగా పరిహారం చెల్లించినవారు ఎందరో వున్నారు. బి కేర్‌ఫుల్ ఇన్ ఫ్యూచర్.

తస్మాత్ జాగ్రత్తా!

—అనిందిత

★

